భక్తజన సంద్రం.. ధర్మపురి క్షేత్రం

● వైభవంగా తెప్పోత్సవం, డోలోత్సవం

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో క్యూలో భక్తులు

ధర్మపురి, మార్చి 24: నవనారసింహ క్షేత్రాల్లో ఒకటిగా పేరుగాంచిన ధర్మపురి క్షేత్రంలో లక్ష్మీనరసింహ(ఉగ్ర, యోగ), వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ధర్మపురి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఐదో రోజు ఆదివారం బ్రహ్మపుష్కరిణి(కోనేరు)లో యోగ నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు కోడె మొక్కులు చెల్లించుకుని, తలనీలాలు సమర్పించుకున్నారు. ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కాగా, గోదావరి లోపలివరకు వెళ్లలేని దివ్యాంగులు, వృద్ధుల కోసం పుష్కర ఘాట్ల వద్ద షవర్ బాత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని పాత టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఎనిమిది వేల మంది భక్తులు వినియోగించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం బ్రహ్మపుష్కరిణి ఉగ్ర నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

నిజామాబాద్ జిల్లా దొంకేశ్వరం గ్రామానికి చెందిన వేల్పూరి శ్రేయాన్ అనే రెండేళ్ల బాలుడు తన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాలకు వచ్చాడు. గోదావరి నది వద్ద స్నానాలు ముగించుకొని ఒడ్డుకు చేరిన తర్వాత ఆ ప్రాంతంలో బాలుడు తప్పిపోయాడు. తప్పిపోయిన బాలుడు ఏడుస్తూ కనిపించడంతో అక్కడున్న పోలీసులు గమనించి దేవస్థానం ముందున్న పోలీస్ కంట్రోల్ రూమ్‌కు బాలుడిని తరలించారు. అక్కడ నుంచి మైకుల ద్వారా తప్పిపోయిన బాలుడి వివరాలను తెలుపడంతో తల్లిదండ్రులు కంట్రోల్ రూమ్‌కు చేరుకొని బాలుడిని తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర

గోవిందారంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు ఆశీర్వచనం చేస్తున్న పూజారి

కోరుట్ల: పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

మేడిపల్లి, మార్చి 24: భీమారం మండలం గోవిందారంలో లక్ష్మీ వేంకటేశ్వరస్వామి జాత ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీ పీ జవ్వాజి రేవతి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. కా ర్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ పూర్ణిమ, ప్రభాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు నర్సయ్య, లచ్చనాయక్, నాయకుడు దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో బ్రహ్మోత్సవాలు

కోరుట్ల, మార్చి 22: పట్టణంలోని ఆదర్శనగర్ అష్టలక్ష్మీ ఆలయంలో ఆదివారం ఆల య బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, మూర్తి మంత్ర హవనం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నారసింహుని రథోత్సవం

వెల్గటూర్, మార్చి 24: కిషన్‌రావుపేట నాగపల్లి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ప్రధానాచార్యులు విష్ణువర్ధనాచార్యులు ప్రారంభించగా, భక్తులు రథాన్ని లాగారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు. రాత్రి స్వామివారి పవలింపు సేవతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అజయ్, ధర్మకర్తలు రామచందర్రావు, గజేంద్రరావు, లక్ష్మీనారాయణ, మాజీ చైర్మన్ పూదరి రవి, కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

వయోవృద్ధుల చట్టంపై అవగాహన

జగిత్యాల మార్చి 24: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టంపై అవగాహన కల్పించారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయ కేంద్రంలో సీనియర్ సిటిజన్ల ప్రతినిధులకు, వివిధ యువజన, విద్యార్థి జేఏసీ ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నిరాధరణకు గురవుతున్న వయోధికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కొందరు కొడుకులు, కోడళ్లకు హరి అశోక్‌కుమార్, కౌన్సెలింగ్ అధికారి హన్మంత్‌రెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతకు ముందు సీనియర్ సిటిజన్లకు సేవలందిస్తున్న కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజన్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, రక్తసంధాన కర్త కటుకం గణేశ్, జిల్లా, డివిజన్, మండల, గ్రామ ప్రతినిధులైన 26 మందికి టాస్కా మెమోంటోలు అందజేసి సన్మానించారు.

క్రికెట్ టోర్నీ విజేత బొమ్మెన

కథలాపూర్, మార్చి 24: దుంపేటలో బాల రాజ్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నీ విజేతగా బొమ్మెన గ్రామజట్టు నిలిచింది. ఆదివారం కథలాపూర్ ఎస్ఐ నవీన్‌కుమార్, విజేత జట్టుకు ట్రోఫీ, నగదు రూ.10 వేలు అందించారు. రన్నరప్ దుంపేట గ్రామజట్టుకు జ్ఞాపికలతో పాటు రూ. 5 వేల నగదు అందజేశారు. ఈ టోర్నీలో 16 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్, స్పాన్సర్లు హరీశ్, నవదీప్, వంశీ పాల్గొన్నారు.

మాదాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

కోరుట్ల రూరల్, మార్చి 24: మాదాపూర్‌లో మాదాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 మ్యాచ్‌ను ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ ప్రారంభించారు. గెలుపొందిన జట్టుకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, కాశీరెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

క్లబ్ కార్యదర్శిగా అశోక్‌కుమార్

జగిత్యాల, మార్చి 24: జగిత్యాల ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శిగా పుప్పాల అశోక్‌కుమార్ గెలుపొందారు. కార్యవర్గ సభ్యుల పదవులన్నీ ఏకగ్రీవం కాగా, కార్యదర్శిగా పుప్పాల అశోక్‌కుమార్, సమీప అభ్యర్థి పులి రాముపై 53 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా కచ్చు హరీశ్, కోశాధికారిగా అలగొండ రాధాకిషన్, క్రీడల కార్యదర్శిగా బోయినపల్లి ప్రసాద్‌రావు, ఎం సీ సభ్యులుగా చేపూరి లక్ష్మణ్ గౌడ్, కడార్ల చంద్రశేఖర్, కాసారపు లక్ష్మీనారాయణ, కొక్కుల రమేశ్, కూసరి అనిల్‌కుమార్, రమణ, తిరుపురం సాయికృష్ణ, తుమ్మనపల్లి రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడిగా 'ఆకుల'

మెట్‌పల్లి రూరల్, మార్చి 23: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడిగా కొండ్రికర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ నియామకమయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆదేశాల మేరకు జిల్లా కార్యనిర్వహణాధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు ఆదివారం శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్, శిరీశ్‌కుమార్, శ్రీకాంత్, సదానందం, ప్రతాప్, అజయ్, నరేశ్, శివ పాల్గొన్నారు.

కోరుట్ల వాసికి డాక్టరేట్

కోరుట్ల, మార్చి 24: పట్టణానికి చెందిన పేట భాస్కర్ డాక్టరేట్ అవార్డును ఆదివారం అందుకున్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో విశేష కృషికి గానూ ఆసియ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ భాస్కర్‌ను డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సిటీ కల్చరల్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో యూనివర్సిటీ కో ఆర్డినేటర్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ డాక్టర్ ఆకుల రమేశ్, తెలంగాణ పంచాయతీరాజ్ మాజీ డైరెక్టర్ యాద య్య గౌడ్, డాక్టర్ ప్రతీ మారాజ్ తదితరులు పేట భాస్కర్‌కు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

అబద్ధపు హామీలతో అధికారం

● ప్రజలు మార్పు కోరుకున్నది...ఉన్నది ఊడగొట్టడానికి కాదు ● కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి ● కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

తాండ్రియాలలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

కథలాపూర్, మార్చి 24: 'తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నది ఉన్నది ఊడగొట్టడానికి కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి ఓట్లు వేశారు.. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి' అని కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని తాండ్రియాల్ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పదేండ్లల్లో తెలంగాణలో ఏం అభివృద్ధి జరగనట్టు సీఎం రేవంత్ రెడ్డి చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ సాకులు చెబుతోందన్నారు. కాంగ్రెస్ మాయమాటలు.. మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని వాపోయారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగితే వెంటనే కాఫర్ డ్యాం నిర్మించకుండా రేవంత్ రెడ్డి సర్కారు నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో చెరువులు, కుంటలు ఎండిపోయి ప్రస్తుత యాసంగి పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. యాసంగి వరి పంటకు క్వింటాలు రూ.500 బోనస్ ఇవ్వాలని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాక ముందే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు చేయడం లేదని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ. 5వేలు ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. బండి సంజయ్ ఎంపీ అయ్యాక ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఐదేళ్లలో ఒక్క నవోదయ పాఠశాల తీసుకురాక పోవడంతో పాటు, ఒక్క గుడికి కూడా నయాపైసా తేలేదన్నారు. తాను 2014లో కరీంనగర్ ఎంపీ అయ్యాకనే మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ తీసుకువచ్చానని పేర్కొన్నారు. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్పించి రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతు నవుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు శంకర్, దేవేందర్, గంగాధర్, సత్యనారాయణరావు, మిట్టపల్లి గంగారెడ్డి, సోమ దేవేందర్, తిరుజాని పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

● పట్టణ, అర్బన్, రూరల్ మండల సన్నాహక శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, మార్చి 24: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మోతె రోడ్డులోని పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రూరల్ మండలంలోని పొలా స గ్రామం, జగిత్యాలలో మంగళవారం బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ఉన్నందున, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్, మాజీ ఎంపీపీ పాలెపు రాజు, బాల ముకుందం, గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కథలాపూర్, మార్చి 24: గంభీర్‌పూర్‌లో లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో 37వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, నాయకులు పాల్గొన్నారు.

వెలుగులు నింపడం అభినందనీయం

కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామ మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్‌రెడ్డి భార్య గోపు రాధ ఇటీవల బ్రెయిన్ డెడ్ కావడంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబసభ్యులను కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. రాధ భౌతికంగా తన కుటుంబసభ్యులకు దూరమైనప్పటికీ, కుటుంబసభ్యులు ఆమె అవయవాలను ఇతరులకు దానం చేసి ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపి మానవత్వం చాటుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం రాధ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు చీటి విద్యాసాగర్‌రావు, వేముల గంగరాజం, గంగారాం తదితరులున్నారు.

వినోద్‌కుమార్ వాహనం తనిఖీ

కథలాపూర్ మండలం కలికోట శివారులో పోలీస్ చెక్‌పోస్టు వద్ద ఆదివారం రాత్రి కథలాపూర్ మండల పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్న సమయంలో పోలీస్‌లు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన పల్లి వినోద్‌కుమార్ వాహనాన్ని ఆపి పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీల్లో కథలాపూర్ ఎస్ఐ నవీన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

వినోద్‌కుమార్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

రంగేలి

● నేడు హోలీ ● వసంతంలో తొలి పండుగ
● రెండ్రోజులపాటు వేడుకలు

జగిత్యాల: వివేకానంద మినీ స్టేడియంలో హోలీ సంబురాల్లో వాకింగ్ మహిళా గ్రూపు సభ్యులు

రంగుల పండుగ హోలీ వచ్చేసింది. సప్తవర్ణాలతో వసంతమాడేందుకు ఊరూవాడా సిద్ధమైంది. స్నేహభావంతో ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ మనుషులంతా సమానమని చాటి చెప్పే కలర్‌ఫుల్ వేడుక కోసం పేదా గొప్ప, చిన్నాపెద్దా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నది. నేటి ఉదయం నుంచి రెండ్రోజులపాటు రంగుల ప్రపంచంలో తేలిపోనున్నది.

-మారుతీనగర్/జగిత్యాల, మార్చి 24

ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకొనే పండుగ హోలీ. వసంత రుతువులో వచ్చే తొలి వేడుక ఇది. వసంతగమనాన్నీ, కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పాల్గుణ పౌర్ణమి రోజు వచ్చే జరుపుకునే ఈ పర్వదినాన్ని వసంతోత్సవం అనీ, పాల్గుణోత్సవం అని కూడా అంటారు. ఈ పండుగ రోజు చిన్నా పెద్దా తేడా లేకుండా అంతా రంగులు చల్లుకుంటారు. ఎంతో సంబురంగా జరుపుకొంటారు. ఈసారి హోలీని ఘనంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు.

కామదహనం..

హోలీ అనగానే గుర్తొచ్చేది కాముని పున్నం. ఊళ్లలో పిల్లలు పది రోజుల ముందు నుంచే ఇంటింటా తిరుగుతూ జాజిరి ఆటలు ఆడుతారు. సేకరించిన డబ్బులు పంచుకుని, ధాన్యంతో వంటలు చేసుకుంటారు. హోలీ ముందు రోజు రాత్రి పది గంటల నుంచి కామదహనం నిర్వహిస్తారు. ఇన్ని రోజులు ఆడిన కోలలను అందులో వేస్తారు. శరీరంలోని చీడ, పీడలు వదిలి అందరికీ సర్వ సుఖాలు కలగాలని ఆశిస్తూ ఇంట్లోని పాత చెక్క వస్తువులను, కలపను చొరస్తాలు, ప్రధాన ప్రాంతాల్లో చేర్చి దహనం చేస్తారు. మిగిలిన బూడిదను దిష్టి తగలకుండా బొట్టు పెట్టుకుంటారు. శారీరక, మానసిక ప్రశాంతత చేకూరాలని వేడుకుంటారు.

సహజ రంగులే మేలు..

మోదుగుపూలు జనవరి, ఫిబ్రవరి నెలల్లో విరగబూస్తాయి. ప్రాచీనకాలంలో రంగుల కోసం మోదుగ పూలు వాడేవారు. ఇవి చర్మానికి ఎంతో శోభ తెచ్చేవి. మోదుగపూలను ఎండబెట్టి దాని నుంచి రంగులు తయారుచేయవచ్చు. ఇది ఆరోగ్యానికి దోహదకారి మాత్రమే గాక, ఈ కాలంలో వచ్చే రోగాలకు దివ్యమైన ఔషధంలా పని చేస్తుంది. ఇంకా హెన్నా(మైదాకు పొడి), పసుపు, కుంకుమ, చందనం, టమాట గింజలతో తయారైన పొడిని నీళ్లలో కలిపి చల్లుకునే వారు. ఇలాంటి రంగులు పూసుకోవడం ద్వారా సంతోషం, ఆనందం కలుగుతాయి. అలాగాక రసాయనాలు కలిపిన రంగులు పూసుకోవడం వల్ల లేనిపోని చర్మరోగాలు అంటుకుంటా యి. కానీ, ఇప్పుడు ఎక్కడ చూసినా రసాయనిక రంగులే కనిపిస్తున్నాయి. వీటితో లేని పోని ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే స్వచ్ఛమైన కుంకుమ, బుకా గుల్లాలు వంటి రంగులతో పండుగ జరుపుకొంటే మేలని నిపుణులు సూచిస్తున్నారు.

మెట్‌పల్లిలో ఒకరోజు ముందే హోలీ

చెడుపై మంచి సాధించిన విజయానికి హోలీని ప్రతికగా చెబుతుంటారు. ప్రామాణిక గ్రంథాల ద్వారా కామదహనం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు చెయ్యాలని వేదాలు చెబుతున్నాయి. అందుకే ఆ రోజు కాముడి పున్నమిగా పిలుస్తున్నారు. అలాగే పాల్గుణ మాసంలో హోలిక దహనం జరిగింది. కాగా, ఈ యేడు ఆదివారం సాయంత్రం హోలిక (కామ) దహనం, సోమవారం హోలీ పండుగ చేసుకుంటారని వేదపండితులు చెబుతున్నారు. అంతే కాకుండా సోమవారం లక్ష్మీదేవి జన్మించినందుకు లక్ష్మి జయంతి చేసుకుంటారు. ఇది దేశమంతటా ఒకే ఆచారంగా కొనసాగుతున్నా.. మెట్‌పల్లి పట్టణంలో మాత్రం 40యేళ్ల నుంచి మరో ఆచారం కొనసాగుతున్నది. ఇక్కడ కామదహనం, హోలీ పండుగను ఒక రోజు ముందుగానే చేస్తుంటారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ఆర్యవైశ్యులు, స్థానికులు, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో చావిడి చౌరస్తా వద్ద కామదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం హోలీ పండుగను జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా వివిధ రకాల రంగులను చల్లుకొలి సంబురాలు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ జిల్లా శాఖ మహిళా విభాగం, వివేకానంద మినీ స్టేడియంలో వాకింగ్ మహిళా గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

మహిళా కానిస్టేబుల్‌తో ఎస్ఐ అసభ్య ప్రవర్తన

● జగిత్యాల డీసీఆర్‌బీ ఎస్ఐ సస్పెండ్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 23 : మహిళా కానిస్టేబుల్‌తో అసభ్యంగా ప్రవర్తించిన ఎస్ఐ వెంకట్రావును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీసీఆర్‌బీలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట్రావు కొడిమ్యాల ఎస్ఐగా పనిచేసిన కాలంలో పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఓ మహిళా కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసు అధికారులు పైస్థాయి అధికారులకు నివేదించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో ఐజీ పేర్కొన్నారు.

ముగ్గురిపై పోక్సో కేసు

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 23 : బాలికకు గంజాయి అలవాటు చేసి లైంగిక దాడికి పాల్పడ్డారని బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జగిత్యాల పట్టణానికి చెందిన బాలికకు గంజాయి అలవాటు చేసి పెండ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వాడుకున్నారని బాలిక తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురిపై పోక్సో, ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి జాతర


తక్కళ్లపెల్లిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్, మార్చి 24: తక్కళ్లపెల్లిలో వేంకటేశ్వరస్వామి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా సత్యం పాల్గొన్నారు.

కొండగట్టులో ఎమ్మెల్యే వాహనానికి పూజ


నూతన వాహనపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, మార్చి 24: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన నూతన వాహనానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాశ్‌రెడ్డి, శంకర్, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్/రాయికల్, మార్చి 24: జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సల్లూరి బుచ్చిలింగన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. అలాగే రాయికల్ మండలం కిష్టంపేటకు చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎనుగంటి లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండలాధ్యక్షుడు బాల ముకుందం, నాయకులు గాదె శ్రీనివాస్, గంగన్న, శ్రీపాల్, మోహన్, తిరుపతి, గోపి, గంగాధర్, తిరుపతి గౌడ్, చాంద్, ఆది రెడ్డి, శ్రీనివాస్, భూషణం, క్రిష్ణ, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

అనన్యకు ఎనిమిది బంగారు పతకాలు


బంగారు పతకాలు అందుకుంటున్న అనన్య

జగిత్యాల, మార్చి 24: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌కు చెందిన కూర్మచలం అనన్య న్యాయశాస్త్రంలో ఎనిమిది బంగారు పతకాలను సాధించింది. ఈ మేరకు ఆదివారం జరిగిన కార్యక్రమంలో హైకోర్ట